# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలి

-శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 31 పులివెందుల పట్టణంలోని స్మార్ట్ కిచెన్‌ను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్మార్ట్ కిచెన్ ద్వారా సరఫరా చేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం నాణ్యత, పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు అందిస్తున్న కోడి గుడ్లను పరిశీలించారు. స్మార్ట్ కిచెన్ నుంచి ఏయే ప్రభుత్వ పాఠశాలలకు భోజనం సరఫరా చేస్తున్నారనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన మరియు పరిశుభ్రమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

# జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

-నేత్రదానం, అవయవ దానం, రక్తదానం మనిషిలోని మానవత్వానికి ప్రతిరూపం --

-కరస్పాండెంట్ రవికుమార్ రెడ్డి




పులివెందుల,కదిలించే వార్త ఆగస్టు 31:నేత్రదానం, అవయవ దానం, రక్తదానం వంటి మహోన్నత సేవా కార్యక్రమాలు మనిషిలోని మానవత్వానికి ప్రతిరూపాలని న్యూ వికాస్ హైస్కూల్ కరస్పాండెంట్ రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్ మార్గంలో ఉన్న న్యూ వికాస్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా నేత్రదానం, అవయవదానం, రక్తదానంపై రూపొందించిన పోస్టర్లను కరస్పాండెంట్ రవికుమార్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు మరియు విద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒక వ్యక్తి మరణానంతరం చేసిన నేత్రదానం ఇద్దరు అంధులకు వెలుగును ప్రసాదిస్తుందని, అవయవ దానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. అలాగే రక్తదానం అత్యవసర పరిస్థితుల్లో ప్రాణదాతగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలని, మరణానంతరం నేత్రదానం, అవయవదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేత్రదానం, అవయవదానంపై మరింత సమాచారం కోసం 9966509364 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో నేత్రదానంపై అవగాహన పెంపొందించడం, అంధత్వ నిర్మూలనకు సమాజాన్ని భాగస్వామ్యం చేయడమేనని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజంలో మార్పుకు వారధులుగా నిలవాలని, తాము నేర్చుకున్న విషయాలను కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు తెలియజేసి నేత్రదానంపై చైతన్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు నేత్రదానం, అవయవదానం, రక్తదానం ప్రాముఖ్యతను తెలియజేసే పోస్టర్లను ప్రదర్శించారు. పోస్టర్ల ద్వారా దానాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందించే సందేశాలను అందించారు. విద్యార్థుల చొరవను కరస్పాండెంట్ రవికుమార్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని నేత్రదానం ద్వారా అంధులకు వెలుగునివ్వాలని, అవయవదానం ద్వారా ప్రాణాలను కాపాడాలని, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

# పరిటాల రవి పేరు వందేళ్లు బ్రతికి ఉండేలా సేవా కార్యక్రమాలు చేస్తాం

- ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్





కదిలించే వార్త ధర్మవరం ఆగస్టు 31 టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర పేరు వందేళ్లు బ్రతికి ఉండేలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని.ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా ధర్మవరం మున్సిపాలిటీకి చెత్త తరలించేందుకు రెండు ఎలక్ట్రికల్ వాహనాలను ఆయన అందజేశారు. పట్టణంలోని నేసేపేట పుట్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కు ఈ వాహనాలను అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,స్థానిక పట్టుచీరల వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పరిటాల రవి ఏ కార్యక్రమం చేపట్టినా.. ఆయనకు మొదట అండగా నిలిచింది.ధర్మవరం ప్రాంత ప్రజలని అన్నారు.ట్రస్టు ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమానికి ధర్మవరం ప్రాంతంలోని వ్యాపారులు ప్రజలు ఎంతో సహకారం అందించారన్నారు. కర్నూలు వరదల సమయంలో రెండు గ్రామాలను దత్తత తీసుకుంటే.. అక్కడికి పెద్ద ఎత్తున తరలివచ్చి సాయం అందించారన్నారు. అనంతపురం జిల్లాలో ఎంత వెనుకబడిన ప్రాంతమైనప్పటికీ.. ఎక్కడ ఏ విపత్తు జరిగినా ముందుండి సాయం చేసేవారు మన జిల్లాలో ఉన్నారన్నారు. అలాగే పరిటాల రవి ఉన్న సమయంలో కూడా కోస్తా ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు ధర్మవరం ప్రాంత వ్యాపారులు, వాలంటీర్లు ముందుకు వచ్చి సాయం చేశారని గుర్తు చేశారు.ధర్మవరం దాతృత్వానికి దాతలకు నిలయంగా ఉంటుందని శ్రీరామ్ అన్నారు.పరిటాల రవీంద్ర ట్రస్టు ద్వారా పెళ్లిళ్లు రక్తదాన శిబిరాలు చేసినప్పుడు కూడా ఈ ప్రాంత ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందని గుర్తు చేసుకున్నారు. ధర్మవరం ప్రాంతం ఒక వ్యాపార వాణిజ్య కేంద్రంగా ఉందని..ఒక సిల్క్ సిటీగా ఉన్న ఈ ప్రాంతంలో పరిశుభ్రత చాలా ముఖ్యమన్నారు. ప్రతిరోజు ఇక్కడికి వేలమంది వ్యాపారులు వస్తుంటారని.. అలాగే స్థానికంగా లక్షన్నర మేరకు జనాభా కూడా ఉందన్నారు.ఇలాంటి సమయంలో చెత్త ఎక్కువగా పడుతుందని.. మున్సిపాలిటీ ద్వారా ఉన్న వాహనాలు కూడా సరిపోని పరిస్థితి ఉందన్నారు.అందుకే తాము ఎలక్ట్రికల్ వాహనాలను అందించామన్నారు. అయితే చిన్న చిన్న సందుల్లోకి వెళ్లే విధంగా ఈ వాహనాలు ఉంటాయని చెప్పారు. చెత్త బరువును మోసే విధంగా ఈ వాహనాలు ఉన్నాయా లేదా అన్నది ఒకటికి రెండుసార్లు పరిశీలించి కొనుగోలు చేశామన్నారు.ప్రస్తుతం నేసే పేట, తేరు బజార్ వంటి వాణిజ్య ప్రాంతాల్లో ఉండేలా ఈ వాహనాలు అందించామని.. ఇవి బాగా పనిచేసినట్లైతే ధర్మవరం మున్సిపాలిటీలోని ప్రతి డివిజన్ కు ఇలాంటివి ఉండేలా చేస్తామని చెప్పారు. సింగపూర్ లాంటి దేశాల్లో చెత్త అన్నది ఎక్కడ కనిపించదని..ఒకవేళ పొరపాటున ఎవరైనా చెత్త వేస్తే జరిమానాలు విధిస్తారన్నారు. అందుకే ఒక ఆదర్శవంతమైన దేశంగా సింగపూర్ ఉందన్నారు. అలాంటి సాంప్రదాయం కూడా ధర్మవరంలో రావాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు మీద ఉన్న చెత్తను ఊడ్చకపోయినా.. కనీసం వారి చేతుల్లో ఉన్న వాటిని రోడ్లపై పడవేయకుండా చెత్తబుట్టలో వేయాలన్నారు. పరిశుభ్రత అన్నది మన నుంచే ప్రారంభం కావాలని సూచించారు. పరిటాల రవితో సన్నిహితంగా ఉన్నవారు పెనుకొండ, రాప్తాడు కంటే ధర్మవరంలోని ఎక్కువ మంది ఉన్నారని.. వారి సలహాలు సూచనలతో మరింత ముందుకెళ్తానని తెలిపారు. ఒకప్పుడు పరిటాల రవి ధర్మవరంలో ఉన్న ఒక చెత్తను ఊడ్చిపడేశారని.. ఇప్పుడు ఆయన ట్రస్టు పేరుతో అసలైన చెత్తను తాము ఊడుస్తామని శ్రీరామ్ తెలిపారు.

# ఆహార సాంకేతిక శాస్త్ర కళాశాల సందర్శనలో జంతుశాస్త్ర విద్యార్థినిలు








పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 31

ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు డాక్టర్ బి.శ్రీనివాసులు అనుమతితో వైస్ ప్రిన్సిపల్ జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్.యు. శ్రీనిత సి.వినోద డీ.ప్రవళిక ఆధ్వర్యంలో ఆహార సాంకేతిక కళాశాలను సందర్శించారు. కళాశాలలోని లైవ్లీహుడ్ బిజినెస్ ఇంకు బెటర్ సోలార్ కోల్డ్ రూమ్ కళాశాలలో ఉన్న ఫుడ్ ఇంజనీరింగ్ ఫుడ్ టెక్నాలజీ ఫుడ్ కెమిస్ట్రీ ఫుడ్ మైక్రోబయాలజీ విభాగాల అత్యాధునిక ప్రయోగశాలలు గురించి కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం సాయి శ్రీనివాస్,డాక్టర్ జాకీర్ భాష ,డాక్టర్ జయమ్మ సందర్శనకు వచ్చిన విద్యార్థినిలకు సోదాహరణంగా వివరించారు.ఈ కళాశాల సందర్శన కార్యక్రమం కు అనుమతి నిచ్చిన పులివెందుల ఆహార సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.మాధవ వారికి మహిళా డిగ్రీ కళాశాల వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు ప్రత్యక్ష క్షేత్ర సందర్శన వలన జ్ఞానాన్ని సంపాదించామని తెలియజేశారు.

# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు అభిషేకాలు




పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఆగస్టు 31

పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. శ్రావణ మాసం సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరిగిందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నరు.

# వేంపల్లె ఓం శాంతి భవన్‌లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

-రాధాకృష్ణుల సుందర అలంకరణ.. భక్తులకు దర్శనం





వేంపల్లె ఆగస్టు 31 (కదిలించే వార్త): వేంపల్లె పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఓం శాంతి భవన్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల సబ్‌జోనల్ ఇన్‌చార్జి లీలా బెహన్‌జీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలను నిర్వాహకులు విజయ, త్రివేణి, సౌమ్యలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఓం శాంతి భవన్‌లో రాధాకృష్ణుల విగ్రహాలను సుందరంగా అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాధాకృష్ణులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతిని వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలితం లభిస్తుందని బ్రహ్మాండ పురాణంలో పేర్కొన్నట్లు తెలిపారు. కల్మషాలను హరించి, పుణ్యఫలాలను ప్రసాదించే పర్వదినంగా కృష్ణాష్టమికి విశిష్టత ఉందన్నారు.దుష్ట శిక్షణ శిష్ట రక్షణ అనే గీతోపదేశంతో శ్రీకృష్ణుడు మానవాళికి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక సాధన ద్వారా మనిషి జీవితంలో ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతోషం, సుఖశాంతులు పొందవచ్చని వివరించారు. సహజ రాజయోగం ద్వారా ప్రశాంతమైన, సుఖమయమైన జీవనాన్ని సాగించే మార్గం లభిస్తుందని తెలిపారు.అనంతరం వేడుకలకు హాజరైన భక్తులు, అతిథులకు బ్రహ్మ భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి వేంపల్లె మండల విద్యాశాఖాధికారి వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొని ఆధ్యాత్మిక సందేశాలను ఆలకించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో జంక్ ఫుడ్ విక్రయాలను నియంత్రించాలి

-విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై నిర్లక్ష్యం వద్దు: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



వేంపల్లె ఆగస్టు 31 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జంక్ ఫుడ్ విక్రయాలను నియంత్రించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి వెంకటరామిరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని నేర్పాల్సిన పాఠశాలల్లో అధిక ఉప్పు, చక్కెర, కొవ్వు కలిగిన చిరుతిళ్లు, శీతల పానీయాలు, ప్యాకేజ్డ్ జంక్ ఫుడ్ అందుబాటులో ఉండటం ఆందోళనకరమన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి హానికరమైన జంక్ ఫుడ్ విక్రయాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి పాఠశాలలో పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల ప్రధాన ద్వారాల వద్ద విద్యార్థులకు జంక్ ఫుడ్ విక్రయించే దుకాణాలు, బండ్లపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు అని, వారి ఆరోగ్య పరిరక్షణలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని గాలి హరిప్రసాద్ కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు ముద్ది శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ని కలిసిన మైనార్టీ నేతలు

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 31

జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డిని పులివెందుల మైనార్టీ సోదరులు మర్యాదగాపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందించారు. వివరాలలోకి వెళితే ఇటీవల 42వ పుట్టినరోజును పురస్కరించుకొని నూరుల్లా ఆధ్వర్యంలోని మైనారిటీ నేతలు సోమవారం ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు మరియు ఆశీస్సులు అందజేసి వివిధ రాజకీయ ప్రాధాన్యత అంశాలను, వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటన మరియు అదే విధంగా రానున్న స్థానిక మరియు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అనుసరించవలసినటువంటి వ్యూహాత్మక విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు రసూల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్, మహబూబ్ బాషా, తదితర వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# కంటి చూపు మరణంతో ఆగకూడదు -- నేత్రదానంతో మళ్లీ ఈ ప్రకృతిని చూడాలి

**- జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయినిద్దీన్**

పులివెందుల, కదిలించే వార్త ఆగస్టు 31:కంటి చూపు ఒక వ్యక్తి మరణంతో ముగిసిపోకూడదని, నేత్రదానం ద్వారా మరో ఇద్దరు అంధులకు ఈ అందమైన ప్రకృతిని చూసే అవకాశం కల్పించవచ్చని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయినిద్దీన్ పేర్కొన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల లో భాగంగా సోమవారం జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నేత్రదాన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మరణానంతరం కూడా ఒక వ్యక్తి సమాజానికి ఉపయోగపడే గొప్ప అవకాశం నేత్రదానం అని తెలిపారు. నేత్రదానం ద్వారా కార్నియా సమస్యలతో బాధపడుతున్న అంధులకు తిరిగి చూపు అందించవచ్చని చెప్పారు. ప్రతి కుటుంబం నేత్రదానం గురించి అవగాహన పెంపొందించుకుని, కుటుంబ సభ్యులతో ఈ అంశంపై చర్చించి నేత్రదాన సంకల్పం చేయాలని సూచించారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ ఆఫీసర్ రామ రామతులశమ్మ మాట్లాడుతూ, నేత్రదానం గురించి సమాజంలో ఇంకా విస్తృత అవగాహన అవసరమని పేర్కొన్నారు. మరణించిన 9 గంటలలోపు నేత్రాలను సేకరించే అవకాశం ఉంటుందని, అందువల్ల కుటుంబ సభ్యులు వెంటనే నేత్ర సేకరణ కేంద్రానికి సమాచారం అందించాలని కోరారు. రామతులశమ్మ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ, నేత్రదానం అనేది అత్యున్నత మానవతా సేవ అని పేర్కొన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్ఎంఓ మరియు శరణ్య ఆసుపత్రి వైద్యులు




డాక్టర్ నవీన్ మాట్లాడుతూ, సమాజంలో అంధత్వాన్ని తగ్గించడానికి నేత్రదానం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు మరియు వివిధ సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు నేత్రదానంపై సానుకూల దృక్పథం కలిగి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య శాఖ సీనియర్ అసిస్టెంట్ లు నరేష్, గంగా శేఖర్, సేవాసమితి సభ్యులు సురేష్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సేఫ్టీ చెక్ పేరుతో గ్యాస్ ఏజెన్సీ అక్రమాలు

**- ప్రజలు ప్రశ్నిస్తుండడంతో వసూళ్ల మొత్తం తిరిగి చెల్లింపు**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 31

పులివెందుల పట్టణ పరిధిలోని నగిరి గుట్ట నలంద స్కూల్ మూడో లైన్ నందు హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వహణ సిబ్బంది గ్యాస్ సేఫ్టీ చెక్ పేరుతో అక్రమ వసూలు చేస్తుండగా ప్రజలు ప్రశ్నిస్తుండడంతో వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లించిన ఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే పులివెందుల హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది అంటూ నిబంధనల మేరకు సేఫ్టీ చెక్ నిర్వహించుకోవాలంటూ గ్యాస్ వినియోగదారుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రజలు వాపోతుండగా సోమవారం నగిరిగుట్ట నందు ఇదే తరహాలో సేఫ్టీ



పేరుతో వసూలు చేస్తుండగా ప్రజలు ఆగ్రహించి ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెబుతుండడం పట్ల ప్రజలు ఆవేశం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఉచిత సేఫ్టీ చెక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని గ్యాస్ కంపెనీలు ఈ రకమైనటువంటి అక్రమ వసూళ్లకు పాల్పడడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కనీసం వినియోగదారుల వివరాలు కూడా వచ్చిన వారి వద్ద లేకపోవడం పట్ల వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా ఇలాంటి కార్యక్రమాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి సామాన్యులకు అందుబాటులో ధరలు నిర్ణయించి సేఫ్టీ చెక్ నిర్వహిస్తే ఇలాంటి సమస్యలు ఉండబోవని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# పుట్టినరోజు వేడుకలకు సేవా సుగంధం

**- డా. దయానా జన్మదినం సందర్భంగా అమ్మ ఆనంద ఆశ్రమంలో అన్నదానం**

వేంపల్లె ఆగస్టు 31 (కదిలించే వార్త):

పుట్టినరోజు వేడుకలను వినూత్నంగా నిర్వహిస్తూ.. తన ఆనందాన్ని ఆపన్నులతో పంచుకున్నారు డా. దయానా (నందిమండలం) కుటుంబ సభ్యులు. ఆమె జన్మదినం సందర్భంగా వేంపల్లె రాజీవ్ కాలనీలోని అమ్మ ఆనంద ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వారికి ఆప్యాయంగా అన్నదానం ఏర్పాటు చేసి, సేవా భావాన్ని చాటుకున్నారు. పుట్టినరోజు వేడుకలను కేవలం కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోకుండా.. అవసరంలో ఉన్నవారికి ఆహారం అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవడం పలువురి ప్రశంసలు అందుకుంది."మన ఆనందాన్ని నలుగురితో పంచుకున్నప్పుడే ఆ ఆనందానికి మరింత విలువ" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ఆశ్రమంలోని వారికి భోజనం అందిస్తూ కుటుంబ సభ్యులు ఆప్యాయతను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో స్నేహపూర్వక, ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.పుట్టినరోజు జ్ఞాపకాలను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా.. ఒక మంచి కార్యక్రమం ద్వారా గుర్తుండిపోయేలా చేసిన డా. దయానా కుటుంబ సభ్యుల సేవా దృక్పథాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో డా. అరుణ్, ఐశ్వర్య,



బిట్టు, చందు, ఏంజెల్, సాన్వితో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.పుట్టినరోజు మరో ఏడాది జీవిత ప్రయాణానికి గుర్తు.. కానీ ఆ రోజున ఒకరి ఆకలి తీర్చడం మాత్రం మానవత్వానికి గుర్తు.

# విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత:

**-తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి**

**-బ్రహ్మంగారిమఠంలో సమీకృత వసతి సముదాయం పరిశీలన**

**-కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలి**



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 31

విద్యారంగానికి, విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన బ్రహ్మంగారిమఠంలోని ఇంటిగ్రేటెడ్ (సమీకృత) వసతి సముదాయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థులతో మాట్లాడి, అక్కడ అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.. వసతి గృహాల్లోని విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి యొక్క సంతకం భవిష్యత్తులో ఒక గొప్ప 'ఆటోగ్రాఫ్' కావాలని, అందుకు తగ్గట్టుగా కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, విచ్చేసిన తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డిని వసతి సముదాయ సిబ్బంది మరియు విద్యార్థులు శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ సంక్షేమ వసతి అధికారి మునెయ్య, వార్డెన్ నరసింహారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బి.మఠం, మల్లెపల్లె పరిధిలోని గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 31 మండలంలోని మల్లెపల్లె మరియు బి.మఠం 33/11 కేవీ సబ్-స్టేషన్ల పరిధిలో అత్యవసర పనుల నిమిత్తం నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు మైదుకూరు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) లక్ష్మీపతి ఒక ప్రకటనలో తెలిపారు. సబ్-స్టేషన్లలో ప్రధానమంత్రి కుసుం యోజన సోలార్‌కి సంబంధించిన మీటరింగ్ పనులు మరియు సబ్-స్టేషన్ మరమ్మత్తులు జరుగుతుండటం వల్ల నేడు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కావున, బి.మఠం, మల్లెపల్లె మరియు వాటి పరిధిలోని గ్రామాల వ్యవసాయదారులు, గృహ వినియోగదారులు, ఇతర విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని బద్వేల్ విద్యుత్ ఏడీఈ కుళాయప్ప మరియు బి.మఠం ఏఈ రవిశంకర్ కోరారు.



# వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం హర్షణీయం

## -సింహభాగం పనులు కాంగ్రెస్ హయాంలోనే.. టీడీపీ డబ్బా కొట్టుకోవడం సరికాదు: తులసిరెడ్డి



వేంపల్లె ఆగస్టు 31 (కదిలించే వార్త):

వెలిగొండ సాగునీటి ప్రాజెక్టు తొలి దశను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించడం హర్షణీయమని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా. నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు.వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్, టీడీపీ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాల కృషి ఉందన్నారు. అయితే ప్రాజెక్టులోని సింహభాగం పనులు 2004--2014 మధ్య కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని తెలిపారు. రెండు ప్రధాన సొరంగాల్లో మొత్తం 37.64 కి.మీ. పనులకు గాను కాంగ్రెస్ హయాంలో 20.333 కి.మీ., టీడీపీ హయాంలో 6.686 కి.మీ., వైఎస్సార్‌సీపీ హయాంలో 10.568 కి.మీ. పనులు జరిగినట్లు వివరించారు.ఇతర పార్టీల కృషిని గుర్తించకుండా మొత్తం ప్రాజెక్టు తమ హయాంలోనే జరిగినట్లు టీడీపీ నాయకులు చెప్పుకోవడం "సొమ్మొకడిది.. సోకొకడిది" అన్నట్లుగా ఉందని విమర్శించారు.మూడు దశాబ్దాల కల సాకారం కావడం సంతోషకరమని, అయితే రెండో దశ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని కోరారు. ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి, డా. సుబ్రహ్మణ్యం, ధ్రువకుమార్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 31

పులివెందుల: ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ "దోమ పుట్టకూడదు -- పుట్టిన దోమ కుట్టకూడదు" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.

**దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు**

ఇళ్ల పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరి బోండాలు, పగిలిన కుండలు, ప్లాస్టిక్ కప్పులు తదితర వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి.వాటర్ ట్యాంకులు, కూలర్లు, డ్రమ్ములు, పూల కుండీల కింద ఉండే ప్లేట్లను వారానికి ఒకసారి శుభ్రం చేసి ఎండబెట్టాలి.

**నిల్వ ఉంచే తాగునీరు, వాడుక నీటి పాత్రలను ఎల్లప్పుడూ గట్టిగా మూతపెట్టి ఉంచాలి.**

ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నీరు నిలిచే ప్రదేశాల్లో సంబంధిత అధికారుల సూచనల మేరకు లార్వా నియంత్రణ చర్యలు చేపట్టాలి.ప్రతి శుక్రవారం "ఫ్రైడే -- డ్రై డే" గా పాటిస్తూ నీటి నిల్వ పాత్రలను ఖాళీ చేసి శుభ్రం చేసి, పూర్తిగా ఆరబెట్టాలి.

**దోమ కాటు నుంచి రక్షణ**

శరీరాన్ని పూర్తిగా కప్పేలా పొడవాటి చేతుల దుస్తులు ధరించాలి. ముఖ్యంగా పిల్లల విషయంలో ఈ జాగ్రత్త పాటించాలి.రాత్రివేళలతో పాటు పగటిపూట నిద్రించే చిన్నపిల్లలు, వృద్ధులు దోమతెరలను ఉపయోగించాలి.కిటికీలు, వెంటిలేటర్లకు దోమల మెష్‌లను అమర్చుకోవాలి.


**ఆరోగ్య పరిరక్షణకు జాగ్రత్తలు**

**కాచి చల్లార్చిన స్వచ్ఛమైన నీటిని మాత్రమే తాగాలి.**

వేడిగా, తాజాగా వండిన ఆహారాన్ని తీసుకోవాలి.

ఈగలు వాలిన ఆహార పదార్థాలను తినకూడదు.తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులు తదితర లక్షణాలు కనిపిస్తే సొంత వైద్యం చేసుకోకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి. సీజనల్ వ్యాధుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్య శాఖ సూచనలను పాటించాలని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య కోరారు.

# లక్ష్మీనరసింహస్వామిఆలయ అభివృద్ధి కి 50 వేల రూపాయలు విరాళం



పులివెందుల ఆగస్టు కదిలించే వార్త 31

పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం వాసవీ కాలనీ లో వెలసిన శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి కి విశ్రాంతిఆర్టీసీ ఉద్యోగి వెన్నపూస రామిరెడ్డి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి కమిటీ సభ్యులు మిట్టా శ్రీహరికి 50వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వెన్నపూస రామిరెడ్డిని దుష్ శల్వా తో పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందించినందుకు నాకు సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లె వాసవి దేవస్థానంలో సంకటహర చతుర్థి పూజలు

## విఘ్నేశ్వరుడికి పంచామృతాభిషేకం.. భక్తులకు తీర్థప్రసాదాలు



వేంపల్లె ఆగస్టు 31 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో సంకటహర చతుర్థి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ విషయాన్ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో ఆలయంలో కొలువైన విఘ్నేశ్వరుడికి పంచామృతాభిషేకం, ప్రత్యేక నివేదన, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సంకటహర చతుర్థి వ్రత కథలను పారాయణం చేశారు.పూజా కార్యక్రమాల్లో మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు భాగ్యలక్ష్మి, మాధవి, నిర్మల, సునీత, హేమ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల పులివెందుల పర్యటన

## - వైయస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించనున్న వైఎస్ జగన్



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 31మాజీ ముఖ్యమంత్రి వైకాపా పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్ వద్ద నివాళు లర్పించనున్నారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో పులివెందులలో వైఎస్ జగన్ పర్యటన మరియుసెప్టెంబర్ 2న ఇడుపులపాయలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను పురస్కరించుకుని వైఎస్సార్ ఘాట్ వద్ద తండ్రికి నివాళులర్పించనున్న వైఎస్ జగన్. సెప్టెంబర్ 1న మధ్యాహ్నం 12 గంటలకు పులివెందుల చేరుకొని భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలతో మమేకమై ప్రజా దర్బార్ కార్యక్రమాల నిర్వహణ రాత్రికి పులివెందులలోని తన నివాసంలో విశ్రాంతి, సెప్టెంబర్ 2న ఉదయం పులివెందుల నుంచి ఇడుపులపాయకు ఉదయం 7.45 గంటలకు ఇడుపులపాయలోవైఎస్సార్ ఘాట్ వద్ద వర్ధంతి కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి ఇప్పటికే అన్ని రకాల ఏర్పాటు చేయగా కార్యక్రమం విజయవంతనికి అన్ని రకాల ఏర్పాటు తీసుకున్నట్లు పార్టీ మరియు సెక్యూరిటీ సిబ్బంది తెలియజేశారు

# స్థానిక, మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా విజయానికి సమిష్టి కృషి

## - ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 31రానున్న స్థానిక మరియు మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా విజయానికి జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పులివెందులలోని తన నివాసం నందు వివిధ వినతలతో వచ్చినటువంటి ప్రజల సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించే ప్రయత్నం చేశారు అనంతరం రెండవ తేదీన కడప జిల్లాలో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతనికి నాయకులకు దిశా నిర్దేశం చేశారు అదేవిధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో ప్రజలకు వెన్నుపోటు పొడుస్తోందని వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక మరియు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని విజయవంతంగా నడిపించేందుకు శ్రేణులు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ వినాయక చవితికి మట్టి వినాయకుడినే ప్రతిష్టిద్దాం!

## -భక్తితో పాటు ప్రకృతిని కాపాడుకుందాం.. ప్రతి ఇంటా మట్టి గణపతికి పూజలు చేద్దాం



వేంపల్లె ఆగస్టు 31 (కదిలించే వార్త): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని పర్యావరణ ప్రేమికులు, ఆధ్యాత్మికవేత్తలు పిలుపునిస్తున్నారు. భక్తి, సంప్రదాయంతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ ఏడాది ప్రతి ఇంటా మట్టి గణపతిని కొలుద్దామని వారు కోరుతున్నారు.వినాయక చవితి అంటేనే ప్రకృతితో ముడిపడిన పండుగగా భావిస్తారు. మట్టి నుంచి జీవం పుడుతుంది.. మట్టిపైనే జీవనం సాగుతుంది.. చివరకు జీవరాశులన్నీ మట్టిలోనే లీనమవు తాయి. ఈ సృష్టి తత్వాన్ని గుర్తుచేసే విధంగానే మట్టి వినాయకుడిని ప్రతిష్టించి పూజించే సంప్రదాయం కొనసాగుతోందని ఆధ్యాత్మిక వర్గాలు చెబుతున్నాయి.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ), రసాయన రంగులతో తయారయ్యే విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులపై కాలుష్య ప్రభావం పడే అవకాశం ఉందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే సహజ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఎంచుకోవడం ద్వారా పండుగను పర్యావరణహితంగా నిర్వహించవచ్చని సూచిస్తున్నారు.మట్టి వినాయకుడిని పూజించడం వల్ల మన సంప్రదాయాన్ని గౌరవించడంతో పాటు ప్రకృతిపట్ల మన బాధ్యతను కూడా చాటినట్టవుతుందని పలువురు పేర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా కూడా పర్యావరణహిత వినాయక చవితిని ప్రోత్సహిస్తూ మట్టి విగ్రహాలను వినియోగించాలని పిలుపులు వస్తున్నాయి.మట్టి వినాయక విగ్రహాలను స్థానిక కుమ్మరులు, కళాకారుల నుంచి కొనుగోలు చేయడం ద్వారా సంప్రదాయ కళలను ప్రోత్సహించడంతో పాటు వారి కుటుంబాలకు ఉపాధి కల్పించినట్టవుతుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక కళాకారులకు అండగా నిలిచే అవకాశం కూడా మట్టి గణపతి ద్వారా లభిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.వినాయకుడిని ఘనంగా పూజించడానికి భారీ విగ్రహాలు, హంగులు, ఆర్భాటాలు అవసరం లేదని.. స్వచ్ఛమైన భక్తి ఉంటే చిన్న మట్టి గణపతినైనా ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించవచ్చని ఆధ్యాత్మికవేత్తలు చెబుతున్నారు."మన దేవుడు.. మన మట్టిలోనే.. మన ఇంట్లోనే" అనే సంకల్పంతో ఈ వినాయక చవితికి ప్రతి కుటుంబం మట్టి వినాయకుడిని ప్రతిష్టించాలని, కాలనీలు, యువజన సంఘాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు కూడా మట్టి గణపతిని ప్రోత్సహించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

భక్తి మనసులో ఉండాలి.. విగ్రహం మట్టిలో ఉండాలి.. ప్రకృతి మన చేతుల్లోనే రక్షించబడాలి. ఈ వినాయక చవితికి మట్టి వినాయకుడినే ప్రతిష్టిద్దాం.. పూజిద్దాం.. ప్రకృతిని కాపాడుదాం!

# కువైట్లో నమ్మించి మోసం చేశారంటూ ఎస్పీ కే ఫిర్యాదు



కడప ఆగస్టు 31 కదిలించే వార్త

కువైట్ కు వెళ్లేందుకు కోరితే ఆరు లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని నమ్మించి మోసం చేశారంటూ అట్లూరు మండలం ఎస్ వెంకటాపురం గ్రామానికి చెందిన మద్దూరు ఓబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తన భార్య పిల్లలతో కలిసి కలెక్టర్ ఎస్పీ గ్రీవెన్స్ లలో ఆయన ఫిర్యాదు చేసి కన్నీటి పర్యంతమయ్యారు బద్వేల్ కు చెందిన ఏజెంట్ రూ. 4.59 లక్ష రూపాయలు డబ్బులు తీసుకుని కువైట్ కి పంపించారని అక్కడ ఉద్యోగం ఉపాధి లేకపోవడంతో తాను ఇంట్లో ఉండగా అక్కడే అధికారులునన్ను అదుపులోకి తీసుకొని ఇండియాకు పంపించారన్నారు. ఇక్కడికి వచ్చాక ఏజెంట్ కేశవ ను ఇదెక్కడి న్యాయం అంటూ డబ్బులు వెనక్కి ఇవ్వాలని కోరగా తనను దుర్భాషలాడుతూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులం పేరుతో కూడా దూషించారని ఆరోపించారు. సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి నాకు న్యాయం చేసి డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరారు.

# బడి, గుడి పరిసరాల్లో చెత్త కుప్పలు ఉండరాదు.

## - కమిషనర్ ఎం.జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 31 ఆగస్టు తిరుపతినగరంలో పాఠశాలలు, దేవాలయాల పరిసరాల్లో ఎటువంటి చెత్త కుప్పలు ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. నగరంలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సిబ్బందికి సూచించారు. సోమవారం ఉదయం నగరంలోని న్యూ మారుతి నగర్, బైరాగిపట్టెడు, కస్తూరిబాయ్ కాలనీల్లోని మస్టర్ రూమ్‌లను కమిషనర్ తనిఖీ చేశారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సమీపంలోని పింక్ టాయిలెట్‌ను తనిఖీ చేశారు. అక్కడ టాయిలెట్ వినియోగదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలియడంతో, విధులు నిర్వహిస్తున్న మహిళను కమిషనర్ మందలించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రజా సౌకర్యాల నిర్వహణలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనంతరం తాతయ్యగుంట గంగమ్మ గుడి, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, ఎంజీఎం స్కూల్, పద్మావతి పార్క్, గాంధీ రోడ్డు, రైల్వే స్టేషన్ సమీపంలోని జీ.వి.పీ.(చెత్తకుప్పలు) పాయింట్లు తదితర ప్రాంతాలను సందర్శించి అక్కడి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. పాఠశాలల వద్ద, ఆలయాల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి చెత్త కుప్పలు ఉండకూడదని కమిషనర్ స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు



చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వకూడదని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చెరుకూరి వసంత కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

## -వసంత్ కుమార్ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన చిత్తూరు పార్లమెంట్ సభ్యులు

## -వసంత కుమార్ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా

చిత్తూరు కదిలించే వార్త 31 ఆగస్టు చిత్తూరు ఇటీవల గుండెపోటుతో కానరాని లోకాల కేగిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకూరి వసంత కుమార్ కుటుంబ సభ్యులను సోమవారం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ , చూడా చైర్ పర్సన్ కటారి హేమలత, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, కూటమి శ్రేణులతో కలిసి పరామర్శించారు. చెరుకూరి వసంత కుమార్ గృహానికి చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., ముందుగా వసంత కుమార్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఆయన తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వసంత కుమార్ సతీమణిని, పిల్లలను పరామర్శించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., వసంత కుమార్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



అలాగే వారిలో ధైర్యాన్ని నింపారు. వసంత కుమార్ లేనిలోటు తీర్చలేనిదని ఆవేదన వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., వసంత కుమార్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# సామూహిక వినాయక నిమజ్జనానికి వినాయక సాగర్ వద్ద ఏర్పాట్లు పక్కాగా చేయండి.

## -మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు సహకరించండి. ప్రజలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ జయకృష్ణ

## -తిరుపతిలో వినాయక నిమజ్జనాన్ని మూడవ రోజు పూర్తి చేసేందుకు సహకరించాలి ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 31 ఆగస్టు

తిరుపతిలోవినాయక చవితి వేడుకలు సామూహిక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. వినాయక సాగర్ లో నిమజ్జన ఏర్పాట్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎస్పీ సుబ్బరాయుడు, కమిషనర్ జయకృష్ణ, తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటి కన్వీనర్ సామంచి శ్రీనివాస్, కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. వినాయకసాగర్ లోని కుంటల్లో తెలుగు గంగ నీటిని నింపాలని నిర్ణయించారు. టిటిడి, కార్పోరేషన్, పోలీసు,తుడ, అగ్నిమాపక, ఎక్సైజ్, హెల్త్, పర్యాటక శాఖలను సమన్వయం చేసుకుని నిమజ్జనాన్ని ప్రశాంతంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ తో తయారు చేసిన విగ్రహాలు కాకుండా మట్టి వినాయక విగ్రహాలు ప్రతిష్టించాలని ఆయన కోరారు.గత ఏడాది కన్నా ఈ ఏడు విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందని దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటిని సంప్రదించి మండపాల ఏర్పాటుకు ప్రజలు అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు. వినాయక సాగర్ లో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిపేందుకు అవసరమైన భద్రతా పరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. 14వ తేదీ నుంచి శ్రీవారి బ్రహోత్సవాలు ప్రారంభమౌతున్నందున వినాయక నిమజ్జనాన్ని మూడవ రోజు పూర్తి చేసేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. నిమజ్జన రోజు ర్యాలీలో డిజేలు, టపాసులు పేల్చడం, మద్యం సేవించడం వంటివి



చేయకుండా మండపాల నిర్వాహకులు, యువత సహకరించాలని ఆయన కోరారు. పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను ప్రజలు పూజించాలని కార్పోరేషన్ కమిషనర్ జయకృష్ణ కోరారు. అన్ని విభాగాలను కలుపుకుని టీం వర్క్ గా నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరిగేలా చూస్తామని ఆయన చెప్పారు. కమిటీ కన్వీనర్ తిరుపతి లో చవితి వేడుకలను ఆదర్శవంతంగా ఆధ్యాత్మిక వాతావరణం లో నిర్వహించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, డి ఎస్ పి లు భక్తవత్సలం,, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డెవలమెంట్ డైరెక్టర్ పూకా విజయకుమార్, వినాయక నిమజ్జన కమిటి సభ్యులు ఆర్. సి. మునికృష్ణ, గుండాల గోపీనాథ్, చెన్నం నవీన్, వరప్రసాద్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, సైబర్ మోసాలు, ఎన్నికలపై ప్రజలకు అవగాహన

## - లేటపల్లిలో సిఐ,ఎస్ఐ ల ఆధ్వర్యంలో గ్రామ సభ

కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 31

కమలాపురం మండల పరిధి లోని లేటపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీషెల్కే నచికేత్ విశ్వనాథ్, కడప డి ఎస్ పి ఈ. బాలస్వామిరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని లేటపల్లి గ్రామంలో సిఐ మోహన్ ఎస్ఐ శ్రీనివాసుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో దొంగతనాలు, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణపై ప్రజలకు పలు సూచనలు చేశారు. అలాగే ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఎవరైనా వ్యక్తులు వాహనాల కదలికలను గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి గొడవలు, వర్గ విభేదాలు, ఘర్షణలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సైబర్ నేరాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తూ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులను నమ్మవద్దని సూచించారు. ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం/డెబిట్ కార్డు వివరాలు, పాస్‌వర్డ్‌లు తదితర వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని తెలిపారు.గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ మద్యం, గంజాయి, పేకాట, బెట్టింగ్ తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసుల



దృష్టికి తీసుకురావాలని ఆ గ్రామ ప్రజలను కోరారు. సమాచారాన్ని అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అలాగే గ్రామంలో శాంతిభద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఏ చిన్న సమస్య తలెత్తినా పోలీసులకు సమాచారం అందించి సమస్యలను చట్టపరంగా పరిష్కరించుకోవాలని సీఐ, ఎస్ఐలు ప్రజలకు సూచించారు ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్‌ను ఖండిస్తూ కడపలో కాంగ్రెస్ నిరసన

## -కుల వివక్షతో శుద్ధికరణకు పాల్పడిన బీజేపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలి: బండి జకరయ్య

కడప, ఆగస్టు 31: కదిలించే వార్త

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ఖండిస్తూ కడపలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. రవీంద్రనగర్‌లో జరిగిన ఈ ర్యాలీకి కడప అసెంబ్లీ కాంగ్రెస్ కోఆర్డినేటర్ బండి జకరయ్య నాయకత్వం వహించారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ర్యాలీ నిర్వహించిన ప్రదేశంలో బీజేపీ కార్యకర్తలు కుల వివక్షను ప్రదర్శిస్తూ శుద్ధికరణ కార్యక్రమం నిర్వహించడం దురదృష్టకరమని బండి జకరయ్య అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనను ప్రశ్నించిన రాహుల్ గాంధీపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ప్రతీకార రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.కుల, మత, ప్రాంతాల పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలకు కాంగ్రెస్ వ్యతిరేకమని, రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.ఈ నిరసనలో కేకేసీ జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ బాషా, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, దినకర్, జాబిర్ అలీ, షామీర్ హుస్సేన్, రాయుడు, జహూర్ అహ్మద్, మహమ్మద్ హుస్సేన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కమల్ అమృత్ వాణి-244



స్వచ్ఛతా శోభతే నిత్యం గృహే దేహే చ మానసే ।
శుచిత్వేన ప్రసన్నత్వం ఆరోగ్యం చ వివర్ధతే ॥

తాత్పర్యం.

పరిశుభ్రత అనేది కేవలం పరిసరాలను శుభ్రంగా ఉంచడం మాత్రమే కాదు.శరీరం, ఇల్లు, పరిసరాలతో పాటు మనసును కూడా పరిశుభ్రంగా ఉంచాలి.

శుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.మనసులోని అసూయ, ద్వేషం, చెడు ఆలోచనలను తొలగించుకోవడం అంతరంగ పరిశుభ్రత.పరిశుభ్రత మంచి అలవాట్లకు పునాది వేస్తుంది.వ్యక్తిగత శుభ్రతతో పాటు సామూహిక పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. శుభ్రమైన పరిసరాలు మనసులో ప్రశాంతతను, ఉల్లాసాన్ని కలిగిస్తాయి.బాహ్య పరిశుభ్రత ఆరోగ్యాన్ని కాపాడితే, అంతరంగ పరిశుభ్రత వ్యక్తిత్వాన్ని పవిత్రం చేస్తుంది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# దళిత మిత్ర సంఘం నూతన కార్యవర్గాల ఎన్నిక

## -అన్నమయ్య, తిరుపతి జిల్లాల కార్యకర్తల సమావేశంలో కీలక నిర్ణయాలు

## -రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల కమిటీలను పూర్తి చేయాలి: కైపు రామాంజనేయులు

కడప, ఆగస్టు 31: కదిలించే వార్త

కడప నగరంలోని అంబేద్కర్ నగర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం కార్యాలయంలో సోమవారం అన్నమయ్య, తిరుపతి జిల్లాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు.ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మురహరి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని, అన్ని జిల్లాలు, మండలాల్లో కమిటీలను పూర్తి చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దళితుల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం సంఘటితంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జిగా





కరకోటి కిషోర్ బాబు, తిరుపతి జిల్లా కన్వీనర్‌గా పూజారి ప్రశాంత్,అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యునిగా చాకిబండ మునీంద్ర,ఎన్నికైన నూతన బాధ్యులకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. సంఘం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దళిత మిత్ర సంఘం నాయకులు చాట్ల వీరయ్యతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తా

## - జిల్లా దళిత అభివృద్ధి సంక్షేమ సేవా సంఘం నగర అధ్యక్షుడు బాలే వినయ్ కుమార్



కడప, ఆగస్టు 31: కదిలించే వార్త జిల్లా దళిత అభివృద్ధి సంక్షేమ సేవా సంఘం కడప నగర అధ్యక్షుడిగా బాలే వినయ్ కుమార్ ను సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్.వి. శంకర్ నియమించారు. తనపై నమ్మకముతో నగర అధ్యక్షులుగా నియమించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ వి. శంకర్ కు బాలే వినయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారంఈ సందర్భంగా బాలే వినయ్ కుమార్ మాట్లాడుతూ, "నాకు అప్పగించిన బాధ్యతను ఎంతో గౌరవంగా స్వీకరిస్తున్నాను. సంఘం విధివిధానాలకు అనుగుణంగా పనిచేస్తూ దళిత వర్గాలకు అందాల్సిన హక్కులు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సహాయాన్ని వారికి చేరేలా నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు. సంఘం కార్యకలాపాలను నగరంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించి, దళిత వర్గాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సంబంధిత నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సంఘం తరఫున చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహిస్తానని చెప్పారు. సంఘం రాష్ట్ర, జిల్లా నాయకత్వం సూచనలు, విధివిధానాలను పాటిస్తూ ముందుకు సాగుతానన్నారు.అలాగే సంఘం నాయకులు, కార్యకర్తల సహకారంతో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.





# కల్లూరుపల్లి తండా సమస్యలు పరిష్కరించాలి

## -జేసీ నీతూ మీనన్‌కు ఏఐబీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ రాథోడ్ వినతి

కడప, ఆగస్టు 31: కదిలించే వార్త

చక్రాయపేట మండలం కల్లూరుపల్లి తండా గ్రామంలో నెలకొన్న తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు, స్మశానవాటిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐబీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ రాథోడ్ కోరారు. సోమవారం కడప కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నీతూ మీనన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జగన్ రాథోడ్ మాట్లాడుతూ, సుమారు 1,200 మంది జనాభా ఉన్న తండాలో దశాబ్దాలుగా కనీస మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాగునీటి కోసం బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన వీధుల్లో సీసీ రోడ్లు, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. కేటాయించిన స్మశాన స్థలాన్ని గుర్తించి ప్రహరీ గోడ, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలపై పలుమార్లు స్థానిక అధికారులకు వినతులు ఇచ్చినా పరిష్కారం కాలేదని తెలిపారు. జిల్లా అధికారులు తండాను సందర్శించి సమస్యలను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బాలాజీ నాయక్, దేవేంద్ర నాయక్, భాను నాయక్, చంటి నాయక్, బన్నీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సంచార జాతుల సాధికారతే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే పార్థసారధి

## -అనంతపురంలో ఘనంగా సంచార జాతుల విముక్త దివస్ వేడుకలు

## -అనంతపురం : సంచార జాతుల సాధికారత, ఆత్మగౌరవమే ఎన్డీఏ ప్రభుత్వం, బీజేపీ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే పార్థసారధి అన్నారు.

సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల ఆత్మగౌరవం, హక్కులు, అభ్యున్నతిని చాటిచెప్పేలా బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో సంచార జాతుల విముక్త దివస్ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి సంచార జాతుల ప్రజలు వేల సంఖ్యలో హాజరయ్యారు. అనంతపురం నగర ప్రధాన వీధుల్లో తమ సాంప్రదాయ కళలు, సంస్కృతిని ప్రతిబింబించేలా వారు చేసిన ప్రదర్శనలు కనుల పండుగగా సాగాయి. నగరమంతా సంచార జాతుల సంస్కృతి ఉట్టిపడేలా వేడుక అద్భుతంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ.. సమాజంలో చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ సంకల్పం అన్నారు. బ్రిటిష్ కాలంలో క్రిమినల్ యాక్ట్ పేరుతో అణచివేతకు గురైన సంచార జాతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందన్నారు. డీనోటిఫైడ్ కమిషన్ బోర్డుల ఏర్పాటు, అర్హులైన వారికి గుర్తింపు కార్డులు, కుల ధృవీకరణ పత్రాల జారీకి కృషి చేస్తోందన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ.. తరతరాలుగా వివక్షను ఎదుర్కొన్న సంచార జాతుల చరిత్రను, వారి ఆత్మగౌరవాన్ని భావితరాలకు తెలియజేసేందుకే బీజేపీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సంచార జాతుల సంక్షేమం, సామాజిక సాధికారత కోసం ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 38 సంచార తెగలు, దేశవ్యాప్తంగా 1400 పైగా సంచార జాతులు ఉన్నాయని, వారిని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని చెప్పారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ నాగేంద్ర

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాము రామచంద్రారెడ్డి గారు (ఎక్స్ ఎమ్మెల్యే),
బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ ,
రాష్ట్ర కార్యదర్శి సంది రెడ్డి శ్రీనివాసులు,
స్టేట్ సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి ,
ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్ ,
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్ ,



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వసుంధర దేవి,
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకాల్ రెడ్డి ,
ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆర్ అశోక్ ,
ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి ,
ఓ బి సి రాయలసీమ జోనల్ ఇంచార్జ్ బంగారయ్య ,
ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చక్రధర్ యాదవ్ ,
కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉల్బల లక్ష్మణ్ గారు,
శ్రీ సత్యసాయి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అనిల్

K.S.P జిల్లా ప్రెసిడెంట్ ఆవుల దొడ్డ రాజశేఖర్, రాష్ట్ర మోర్చా అధ్యక్ష, కార్యదర్శి – మేడ్చల్ జిల్లా , పుల్లక్ ,బిజెపి సీనియర్ నాయకులు రత్నమయ్య,నంద్యాల జిల్లా నాదీజ మోర్చా ఇంఛార్జ్ శ్రీనివాస్ యాదవ్, నాదీజ సత్యసాయి జిల్లా ఇంఛార్జ్ రవి కుమార్, కొలిమిశెట్టి దినేష్, రమీజాబేగం, బీజేపీ నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, వివిధ సంచార తెగల పెద్దలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంచార జాతుల సాధికారతే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే పార్థసారధి

## -అనంతపురంలో ఘనంగా సంచార జాతుల విముక్త దివస్ వేడుకలు



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 31 :


అనంతపురం : సంచార జాతుల సాధికారత, ఆత్మగౌరవమే ఎన్డీఏ ప్రభుత్వం, బీజేపీ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల ఆత్మగౌరవం, హక్కులు, అభ్యున్నతిని చాటిచెప్పేలా బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో సంచార జాతుల విముక్త దివస్ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి సంచార జాతుల ప్రజలు వేల సంఖ్యలో హాజరయ్యారు. అనంతపురం నగర ప్రధాన వీధుల్లో తమ సాంప్రదాయ కళలు, సంస్కృతిని ప్రతిబింబించేలా వారు చేసిన ప్రదర్శనలు కనుల పండుగగా సాగాయి. నగరమంతా సంచార జాతుల సంస్కృతి ఉట్టిపడేలా వేడుక అద్భుతంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ.. సమాజంలో చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ సంకల్పం అన్నారు. బ్రిటిష్ కాలంలో క్రిమినల్ యాక్ట్ పేరుతో అణచివేతకు గురైన సంచార జాతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందన్నారు. డీనోటిఫైడ్ కమిషన్ బోర్డుల ఏర్పాటు, అర్హులైన వారికి గుర్తింపు కార్డులు, కుల ధృవీకరణ పత్రాల జారీకి కృషి చేస్తోందన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ.. తరతరాలుగా వివక్షను ఎదుర్కొన్న సంచార జాతుల చరిత్రను, వారి ఆత్మగౌరవాన్ని భావితరాలకు తెలియజేసేందుకే బీజేపీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సంచార జాతుల సంక్షేమం, సామాజిక సాధికారత కోసం ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 38 సంచార తెగలు, దేశవ్యాప్తంగా 1400 పైగా సంచార జాతులు ఉన్నాయని, వారిని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని చెప్పారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ నాగేంద్ర బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాము రామచంద్రారెడ్డి గారు (ఎక్స్ ఎమ్మెల్యే),బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ , రాష్ట్ర కార్యదర్శి సంది రెడ్డి శ్రీనివాసులు, స్టేట్ సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి , ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వసుంధర దేవి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకాల్ రెడ్డి , ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆర్ అశోక్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి ,ఓ బి సి రాయలసీమ జోనల్ ఇంచార్జ్ బంగారయ్య , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చక్రధర్ యాదవ్ , కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉల్బల లక్ష్మణ్, శ్రీ సత్యసాయి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అనిల్K.S.P జిల్లా ప్రెసిడెంట్ ఆవుల దొడ్డ రాజశేఖర్, రాష్ట్ర మోర్చా అధ్యక్ష, కార్యదర్శి – మేడ్చల్ జిల్లా , పుల్లక్ ,బిజెపి సీనియర్ నాయకులు రత్నమయ్య,నంద్యాల జిల్లా నాదీజ మోర్చా ఇంఛార్జ్ శ్రీనివాస్ యాదవ్, నాదీజ సత్యసాయి జిల్లా ఇంఛార్జ్ రవి కుమార్, కొలిమిశెట్టి దినేష్, రమీజాబేగం, బీజేపీ నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, వివిధ సంచార తెగల పెద్దలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# అబ్బాయిల్ని పెంచడం ఎలా?




అమ్మాయిల్ని మాత్రమే కాదు, అబ్బాయిల్ని కూడా ఆత్మ విశ్వాసంతో, స్వేచ్ఛగా పెంచడం సవాలుతో కూడిన వ్యవహారమే అంటారు ప్రముఖ నటి నందితా దాస్. పుట్టినప్పటి నుంచి ఎనిమిదేండ్లు వచ్చే వరకు తన కొడుకుతో అనుభవాలను క్రోడీకరిస్తూ 'రైజింగ్ స్టార్స్' అనే పుస్తకంలో ఓ వ్యాసం రాశారు నందిత. ఇందులో బాలీవుడ్ అమ్మలు పిల్లల్ని పెంచడంలో ఉన్న సవాళ్లను చర్చించారు. "దురదృష్టవశాత్తూ మన సామాజిక నిర్మాణమే లైంగిక వివక్షను ప్రోత్సహించేలా ఉంది. బొమ్మల దుకాణాల్లోకి వెళ్తే పాపలకు, బాబులకు వేర్వేరు సెక్షన్లు ఉంటాయి. ఏ కారణంతో అయినా అబ్బాయి ఏడిస్తే.. 'అమ్మాయిలా ఏంటా కన్నీళ్లు?' అని తిట్టేస్తారు. అమ్మాయి కాస్త నిర్లక్ష్యంగా కనిపిస్తే.. 'మగరాయుడిలా ఉండొద్దు' అని తలంటుతారు. దీనికి పరిష్కారంగా.. పిల్లలకు జెండర్ సెన్సిటివిటీని పరిచయం చేయాలి. అబ్బాయిలతోనూ ఇంటి పని చేయించాలి. దీనివల్ల అమ్మాయిల్ని గౌరవించడం అలవాటు అవుతుంది. పెద్దయ్యాక పనిలో జీవితభాగస్వామికి సాయపడతారు. అనుబంధాలు బలపడతాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే పిల్లల్లో

# 'కరకరలాడే బిస్కెట్లు' ఇక మీ సొంతం!

'మనం తినేవాటిలో అనేక పదార్థాలుంటాయి. అందులో మెత్తవైనా ఉండొచ్చు, గట్టివిగానూ ఉండొచ్చు. అయితే అప్పడాలు, బిస్కెట్లలో చాలామటుకు కరకరలాడే వాటినే ఇష్టపడుతుంటాం. బిస్కెట్లను తీసుకున్నట్లయితే వీటిలో కూడా చాలా రకాలుంటాయి. మనకు ఇష్టమైనటువంటి కొన్ని రకాల బిస్కెట్లలో ఈ కరకరలాడే బిస్కెట్లు తోడైతే ఆ రుచి, అనుభూతియే వేరు. మరెందుకు ఆలస్యం వాటిని గురించి ఇప్పుడు తెలుసుకుందాం!'

## కరకరలాడాలంటే..

బిస్కెట్లు మెత్తగా అవ్వకుండా కరకరలాడాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి! ప్లాస్టిక్, అల్యుమినియం డబ్బాలు, గాజు పాత్రల్లో బిస్కెట్లు, కుకీలను నిల్వచేయాలి. గాలి చొరబడకుండా పెడితే ఎక్కువరోజులపాటు క్రిస్పీగా ఉంటాయి. డబ్బాల్లో నిల్వచేసేటప్పుడు అడుగు భాగంలో రెండుమూడు వరుసల్లో టిష్యుపేపర్లు వేసి తరువాత బిస్కెట్లు పెట్టాలి. బిస్కెట్లపైన మరో రెండు వరుసల్లో టిష్యూపేపర్లు వేసి పైన బిస్కెట్లు పెట్టాలి. ఇలా నిండుగా పెట్టి గాలిచొరబడకుండా మూత పెట్టాలి. జిప్‌లాక్ పౌచ్‌లలో నిల్వచేస్తే కూడా కుకీలు తాజాగా ఉంటాయి. గాలి చొరబడని డబ్బాలు, జిప్‌లాక్ పౌచ్‌లను రిఫ్రిజిరేటర్‌లో పెడితే మరిన్ని రోజులు బిస్కెట్లు తాజాగా ఉంటాయి. అనుకో కుండా సరిగా నిల్వచేయనప్పుడు మెత్తబడిన కుకీలను అవెన్ లేదా ఎయిర్‌ఫ్రైయర్‌లో ఉంచి వేడిచేస్తే మళ్లీ క్రిస్పీగా మారతాయి, వీటిని కూడా నిల్వచేసుకోవచ్చు.








# టమాటాలు ఫ్రిజ్‌లో పెడుతున్నారా?

సాధారణంగా టమాటాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండవు. ఫ్రిజ్‌లో పెడితే కనీసం ఓ వారం అయినా వాడుకోవచ్చు. అందులో అయితే కనీసం నాలుగురోజుల వరకు పాడవ్వకుండా కాపాడుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఇలా ఫ్రిజ్‌లో పెట్టడం అస్సలు మంచిది కాదంటున్నారు శాస్త్రవేత్తలు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫ్రిజ్‌లో పెట్టొదని హెచ్చరిస్తున్నారు కూడా. ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఏం జరుగుతుందో దాని వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో సవివరంగా వెల్లడించారు.

**ఎందుకు పెట్టకూడదంటే..**

ఫ్రిజ్‌లో పెడితే టమాటాలు ముందుగా వాటికుండే సహజసిద్ధమైన రుచిని కోల్పోతాయని చెబుతున్నారు పరిశోధకులు. 39 డిగ్రీల చల్లటి ఉష్ణోగ్రతలో ఉన్న టమాటాల్లో వాటికి సహజంగా ఉండే వాసన ఎలా కోల్పోతుంది పరిశోధనలో వెల్లడైంది. ఒకటి రెండు రోజులు ఫ్రిజ్‌లో ఉంటే పర్లేదు గానీ చాలా రోజులు ఫ్రిజ్‌లో ఉంటే మాత్రం టమాటకు ఉన్న సహజ లక్షణం కోల్పోతుందని చెప్పారు. అలాగే దాని డీఎన్ఏ మిథైల్ సంశ్లేషణలో మార్పులు వస్తాయని అన్నారు. మిథైలేషన్ అనేది మిథైల్ సమూహంగా పిలిచే అణువుల సమూహం. జీవి డీఎన్ఏకి అనుగుణంగా పనితీరును మార్చే ప్రక్రియ ఇది కీలకం. జన్యు వ్యక్తీకరణను నియంత్రించడంలో మిథైలేషన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది సక్రమంగా లేకపోతే



అసాధారణ వ్యాధుల వచ్చేందుకు దారితీస్తుంది. ఎప్పుడైతే సుదీర్ఘకాలం రిఫ్రిజిరేటర్‌లో టమోటాలు ఉంచుతామో వాటి లోపల ఉన్న జెల్లీ విరిగిపోతుంది. దీని కారణంగా ఇది మృదువుగా మారుతుంది. ఒకరకంగా చెప్పాలంటే లోపలంతా జ్యూసీగా అయిపోతుంది. దీన్ని ఆహారంగా తీసుకోవడం అంత మంచిది కాదు. టమాటాలు పండినప్పుడు ఇథిలిన్‌ను విడుదల చేస్తాయి. ఐతే ఫ్రిజ్‌లోని చల్లదనం కారణంగా టమాటాల్లో ఇథిలిన్ ఉత్పత్తిని నిలిచిపోతుంది.. దీంతో టమాటాలు రుచిని కోల్పోయి పుల్లగా మారిపోతాయి. అందువల్ల వాటిని ఎల్లప్పుడూ గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడమే మంచిది. టమాటాలు పండినప్పుడు ఇథిలిన్‌ను విడుదల చేస్తాయి. ఐతే రిఫ్రిజిరేటర్‌లోని చల్లదనం ఈ ఇథిలీన్ ఉత్పత్తిని నిలిపేస్తుంది. ఇది టమోటాలు రుచిని కోల్పోవడానికి లేదా పుల్లగా మారడానికి కారణమవుతుంది. కాబట్టి టమోటాలు ఎల్లప్పుడూ గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడమే మంచిదని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. సుదీర్ఘకాలం ఫ్రిజ్‌లో ఉన్న టమాటాలు విషంతో సమానమని వాడకపోవడమే మంచిదని చెబుతున్నారు. కాగా, తాము ప్రస్తుతం చల్లదనంలో కూడా టమాటాలు రుచిని కోలపోకుండా ఉండేలా

## మేటి మహిళ.. టేలర్ స్విఫ్ట్



టైమ్ మ్యాగజైన్ ముఖచిత్రంగా కనిపించడమే ఓ జీవితకాల విజయం, అతిగొప్ప అనుభవం. అదనంగా 'ఈ ఏటి మేటి వ్యక్తి'గా గుర్తిస్తే.. చెప్పేదేముంది? ఆ అరుదైన ఖ్యాతిని దక్కించుకున్నారు ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్. తన పన్నెండో ఏట అనుకోకుండా సంగీత ప్రపంచంలో అడుగుపెట్టిన టేలర్%ూ% ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఆమె గాత్రానికి లోకమంతా దాసోహమంది. అందుకు తాజా సాక్ష్యం.. టేలర్ ఈ ఏడాది మొదలుపెట్టిన 'ఎరాస్ టూర్'. ఈ యాత్రలో అడ్వాన్స్ టికెట్లే 100 మిలియన్ డాలర్లను సంపాదించి పెట్టాయి. టేలర్‌ను 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా గుర్తిస్తూ రాసిన వ్యాసంలో టైమ్ పత్రిక 'తన చరిత్రను తానే లిఖించుకున్న అరుదైన వ్యక్తి టేలర్' అని కీర్తించింది. 'ఎరాస్ టూర్' సాధారణ కచేరీ కాదు. కొన్ని గంటల పాటు ప్రేక్షకులకు ఏకబిగిన ఆటపాటలను, వినోదాన్ని అందిస్తుంది. ఈ తరహా ప్రదర్శనను 'కాన్సర్ట్ ఫిల్మ్' అంటారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710